***RELEASED FROM***
***CPI(M) state office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

# CPI - CPI(M)

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 27 సెప్టెంబర్, 2018.

**కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా అక్టోబర్ 3నరాష్ట్ర సదస్సు**

కులదురహంకార హత్యలను ఖండిస్తూ, కులాంతర వివాహాలు చేసుకున్న వారి రక్షణకు చట్టం తీసుకురావాలని కోరుతూ అక్టోబరు 3న రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నాము. కులాంతర వివాహం చేసుకున్నందుకు అమృత తండ్రి, ప్రణయ్‌ని పట్టపగలు బహిరంగంగా కిరాయి హంతకులతో హత్య చేయించడం దుర్మార్గం. రెండు రోజులు గడవకముందే హైదరాబాద్‌లో మరో దురహంకార సంఘటన జరగడం, నిన్న విజయవాడలో అటువంటి హెచ్చరికే గోడలపై ప్రత్యక్షమవడం దేశంలో కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ఎలాంటి పరిస్థితులున్నాయో తేటతెల్లం చేస్తున్నాయి.

కేంద్రంలో ఆరెస్సెస్ కనుసన్నల్లో పని చేస్తున్న బిజెపి ప్రభుత్వ ప్రోత్సాహంతో మతోన్మాద శక్తులకు పగ్గాలు లేకుండా పోయాయి. నేరస్తులను కఠినంగా శిక్షించాల్సిందిపోయి కాపాడడానికి ప్రయత్నం జరుగుతుంది. బిజెపికి మిత్రపక్షాలుగా చేరిన టిడిపి, టిఆర్ఎస్ కూడా వాటిని నియంత్రించకపోగా ప్రోత్సహిస్తున్నాయి. రాష్ట్రంలో కూడా మితవాద శక్తులు బలపడుతున్నాయి. శాస్త్రీయ ఆలోచన, హేతువాదం, అభ్యుదయ భావనలపై దాడి జరుగుతోంది. కుల దురహంకారం పెచ్చరిల్లుతోంది. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రక్షణ లేదు. కుల దురహంకార శక్తులు సోషల్ మీడియా వేదికగా హత్యలను, హంతకులను బలపరుస్తూ పోస్టులు పెడుతున్నారు. సామాజిక ఉద్యమాలకు, సంస్కరణోద్యమాలకు, వామపక్ష, అభ్యుదయ, హేతువాద, నాస్తికవాద ఉద్యమాలకు పుట్టినిల్లయిన మన తెలుగునాట పెచ్చరిల్లుతున్న కుల దురహంకారం ప్రమాద ఘంటికలు మోగిస్తున్నది. దళితులపై ప్రత్యేకించి ఈ దాడులు కేంద్రీకరించబడ్డాయి. ప్రగతిశీల దృక్పథం గల సంస్థలు, శక్తులు ఐక్యంగా వారి రక్షణ కోసం చట్టం చేయాలని పోరాడాలి. అందులో భాగంగా 2018 అక్టోబరు 3న సిపిఐ రాష్ట్ర కార్యాలయం దాసరి నాగభూషణరావు భవన్‌లో జరిగే సదస్సును జయప్రదం చేయాలని దళిత సంఘాలకు, అభ్యుదయ వాదులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

Ramakrishna

**(కె. రామకృష్ణ)**
రాష్ట్ర కార్యదర్శి

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి